మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

## బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలి



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 81 ఆదివారం 31 - 08 - 2025 పేజీలు: 8 వెల: 4

# జపాన్ పర్యటనలో ప్రధాని మోదీ



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోదీతోనే ఉన్నారు. మరి ఈ పర్యటనలో భాగంగా జరిగిన కీలక ఒప్పందాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు 2 లో..



## రేపటికి వాయిదా పడ్డ శాసనసభ, మండలి

మన గళం, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. రేపు ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ప్రారంభం అవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవక తవకలపై ఘోష్ కమిటీ ఇచ్చిన నివేది 2 లో..



## ఆపరేషన్ సిందూర్‌లో 50 ఆయుధాలు కూడా వాడలేదు

మన గళం, న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మే 7వ తేదీన విరుచుకుపడింది. ఈ ఆపరేషన్‌లో దాయాదికి భారీ నష్టం వాటిల్లింది. భారత్ చేపట్టిన దాడులకు పాక్ కాళ్లబేరానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ ఆపరేషన్‌కు సంబంధి ంచిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ 2 లో..

- రాయలసీమను రత్నాల సీమగా మార్చే బాధ్యత తనదేనని చంద్రబాబు స్పష్టీకరణ
- వైసీపీ హయాంలో ప్రాజెక్టులపై కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేశారని విమర్శ
- వచ్చే ఏడాదికల్లా చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ
- ముఖ్యమంత్రి చంద్రబాబు



# రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా దూసుకెళతా

మన గళం, కుప్పం : పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు కృష్ణా జలాలు చేరుకున్న చారిత్రక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, “ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువు లను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది” అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా 2 లో..



## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం



మన గళం డెస్క్ : ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉధ్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది.

## నేను చావుకు భయపడను

**- వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రియాక్షన్!**



మన గళం, నెల్లూరు: బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. తుదిశ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు, తన వెంట నడిచే కార్యకర్తల కోసం దేన్నయినా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. కోటంరెడ్డిని లేపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీషీటర్లు మాట్లాడుకుంటున్న ఓ వీడియో శుక్రవారం నాడు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోటంరెడ్డి శనివారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా.. తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో 2 లో..

## వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

- తాడిపత్రిలోకి ప్రవేశించడానికి అనుమతి
- హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించిన సర్వోన్నత న్యాయస్థానం
- పెద్దారెడ్డికి భద్రత ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు



మన గళం, హైదరాబాద్ : తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. తనను తాడిపత్రి పట్టణంలోకి రాకుండా ప్రత్యర్థులు అడ్డుకుంటున్నారంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. పెద్దారెడ్డి తాడిపత్రిలోకి ప్రవేశించేందుకు అనుమతినిస్తూ, ఈ విషయంలో గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించింది. తాడిపత్రికి వెళ్లే సమయంలో కేతిరెడ్డి పెద్దారెడ్డికి పటిష్ఠమైన భద్రత కల్పించాలని పోలీసు శాఖను సుప్రీంకోర్టు ఆదేశించడం ఈ తీర్పులో అత్యంత కీలకమైన అంశం. తన నియోజకవర్గంలోకి ప్రవేశించకుండా టీడీపీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని పెద్దారెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ 2 లో..

## జలహారతిచ్చిన సీఎం చంద్రబాబు

**- చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన**
**- పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు పూజలు**



మన గళం, అమరావతి : కరవు సీమ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా జలాలను కుప్పం నియోజకవర్గంలోని చిట్టచివరి ఆయకట్టు ప్రాంతానికి తీసుకువచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా వందల కిలో మీటర్ల మేర ప్రయాణించి వచ్చిన కృష్ణమ్మ జలాలు కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం చెరువుని చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున కుప్పం రైతులు తరలిరాగా ఈ మహత్తర ఘట్టానికి గుర్తుగా పైలాన్ ఆవిష్కరించారు. దశాబ్దాల నాటి కరవు సీమ ప్రజల కల సాకారమైంది. పరుగులు పెడుతూ కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం చెరువును ముద్దాడింది. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద నుంచి మొదలై ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి అనంతపురం జిల్లాలు మీదుగా 738 కిలోమీటర్లు ప్రయాణం చేసిన కృష్ణా జలాలు, హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశలో చివరి ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గానికి తరలివచ్చారు. పరమసముద్రం వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణా జలాలను చూసి రైతులతో కలిసి పులకించిపోయారు. కృతజ్ఞతాపూర్వకంగా పసుపు, కంకుమ, సారెను కృష్ణమ్మకు సమర్పించారు. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత కృష్ణమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇచ్చారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో వృద్ధుడికి బెదిరింపులు



మన గళం, అమరావతి : రాష్ట్రంలో సైబర్ మాయగాళ్ల చేతిలో మోసపోతున్న కేసులు రోజుకు కనీసం పదుల సంఖ్యలో వెలుగులోకి వస్తున్నయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. నకిలీ వెబ్?సైట్లు, పెట్టుబడుల పేరుతో మోసాలు చేస్తున్నారు. అలాగే ఆన్‌లైన్ ట్రేడింగ్ ఉచ్చు, ఉద్యోగాల పేరుతో 2 లో..

## ఆపరేషన్ సిందూర్‌లో 50 ఆయుధాలు కూడా వాడలేదు




ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ తాజాగా పంచుకున్నారు. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలనే వినియోగించినట్లు చెప్పారు. ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'పాక్‌తో ఘర్షణలు ఆపేందుకు ఐఏఎఫ్ చాలా తక్కువ ఆయుధాలనే వినియోగించింది. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలతోనే పాక్‌తో ఘర్షణలను ఆపగలిగాం. మన బలగాలు నియంత్రణ రేఖ వెంట అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను ఛేదించాయి. ఈ దాడులకు తట్టుకోలేక పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది. యుద్ధాన్ని ప్రారంభించడం చాలా సులభం. కానీ దాన్ని ముగించడం అంత సులువైన పని కాదు. అందుకే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం' అని ఆయన చెప్పుకొచ్చారు.

## జపాన్ పర్యటనలో ప్రధాని మోదీ



జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు. రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు. ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్-జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు.

## రేపటికి వాయిదా పడ్డ శాసనసభ, మండలి



కపై అసెంబ్లీలో చర్చించబోతున్నారు. ఈ చర్చ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రభుత్వం నిర్ణయించనుంది. కాసేపట్లో బీఏసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలి? అనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. శాసనమండలి కూడా రేపటికి వాయిదా పడింది. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై అసెంబ్లీలో సంతాపం ప్రకటించారు.

## నేను చావుకు భయపడను



చూసి షాకయ్యా నని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు అని రౌడీషీటర్లు మాట్లాడుకున్నారని.. ఈ వీడియోపై జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు మూడు రోజుల ముందే సమాచారం ఉన్నట్లు మీడియాలో వచ్చిందని ప్రస్తావించారు. ఎస్పీకి సమాచారం ఉన్నప్పుడు తనను ఎందుకు అలర్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా కాదు.. ఒక పౌరుడిగా అడుగుతున్నానని.. దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అని వీడియోలో అన్నారు కదా.. ఆ డబ్బు ఎవరిస్తారు? పోలీసు విచారణలో అది తేలాలని అన్నారు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు వైసీపీ ఎందుకు స్పందించిందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. తన తమ్ముడు గిరిధర్ రెడ్డినే కుట్ర చేశారని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాధికారం కోసం సొంతవాళ్లనే హతమార్చిన డీఎన్ఏ మీది.. మాది కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై ఆనాడు రౌడీయిజం చేస్తుంటే విద్యార్థి నేతగా తరిమితరిమికొట్టానని గుర్తుచేశారు. రౌడీలకు, గూండాలకు భయపడే తత్వం తనది కాదని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేవాన్ని కాదని స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. నన్ను ధిక్కరిస్తే అణిచివేస్తానని అన్నందుకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్నారని.. దీంతో 16 నెలల ముందే బయటకు వచ్చానని తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా దూసుకెళతా



అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీర్ణించుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవృక్షంగా మారిందని, దమ్ముంటే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళ్లు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు.

# వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, సుప్రీంకోర్టు తీర్పుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయం గెలిచింది. నేను తాడిపత్రి వెళ్లేందుకు కోర్టు అనుమతి నిచ్చింది. నాకు పటిష్ఠ భద్రత కల్పించాలని కూడా పోలీసులను ఆదేశించింది" అని ఆయన తెలిపారు. కోర్టు తీర్పు కాపీలను జిల్లా ఎస్పీకి అందజేసి, త్వరలోనే తాడిపత్రికి వెళతానని ఆయన చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, పోలీసులకు పూర్తిగా సహకరిస్తానని చెప్పారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో వృద్ధుడికి బెదిరింపులు

యువతకు ఏర, ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో రకాలుగా మోసాలు చేస్తున్నారు. ఎందరో డబ్బులు కాజేసారు. ఈ మధ్యకాలంలో అయితే రిటైర్డ్ ఉద్యోగులకు డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారు. కొన్ని కేసులు అయితే పోలీసులకు కూడా అంతుచిక్కకుండా పోయాయి.

మీ ఆధార్ నెంబర్‌తో 30 సిమ్‌లు తీసుకున్నారు. మీ బ్యాంకు అకౌంట్ ద్వారా రూ.3 కోట్లు లావాదేవీలు జరిగాయి. మీ అకౌంట్‌లో రూ.30 లక్షలు ఉన్నాయి. మానవ అక్రమ రవాణాలో మీ పాత్ర ఉంది. పలువురికి మీరే టిక్కెట్లు తీసి పంపించారు. మీ మీద ముంబైలో కేసు నమోదైంది. కేసు నుంచి తప్పించుకోవాలంటే డబ్బులు కట్టాలి. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన వృద్ధుడు సిహెచ్.పూర్ణచంద్రరావు(78)కు మూడు రోజులుగా సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చిన బెదిరింపులు ఇవి. కంగారుపడిన ఆయన భార్యతో కలిసి బ్యాంకుకు వెళ్లి సైబర్ నేరగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు నగదు పంపించేందుకు సిద్ధమయ్యారు. కంగారు పడుతున్న భార్యాభర్తలను గమనించిన బ్యాంకు సిబ్బంది అప్రమత్తమయ్యారు. వివరాలు అడిగితే ఆస్ట్రేలియాలోని కొడుకుకు పంపిస్తున్నామని చెప్పారు. అయినా నమ్మకం కుదరక సైబర్ క్రైం పోలీసులకు సమాచారం అందించడంతో డిజిటల్ అరెస్టు పేరుతో జరిగిన బెదిరింపులు బయటకు వచ్చాయి. దీంతో పోలీసులు నగదు బదిలీని నిలిపేశారు.

# భార్య పోరుపడలేక పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య



మన గళం, విశాఖపట్నం : విశాఖపట్నంలో నడిరోడ్డుపై పట్టపగలు.. అందరూ చూస్తుండగా.. ఓ వ్యక్తి ఒంటికి నిప్పంటిచుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన శుక్రవారం (ఆగస్ట్ 29) ఉదయం ఆరిలోవలో జరిగింది. ఓ వ్యక్తి రోడ్డుపైకి వచ్చి అందరూ చూస్తుండ గానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్నాడు. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం 108కి సమాచారం అందిచారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని అతడిని 108లో కి తరలించారు. కుటుంబంలో మనస్పర్థల కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడి నట్లు ప్రాథమిక సమాచారం. బాధితుడిని చిన్నారావుగా గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఆరిలోవలో నడిరోడ్డుపై పెట్రోల్ పోసి నిప్పంటీంచుకున్న చిన్నారావు.. అందరూ చూస్తుండ గానే పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. 80% గాయాలతో ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందాడు. కుటుంబ కలహాలే చిన్నారావు మృతికి కారణని పోలీసులు తెలిపారు.

# ప్రేమించిన పిల్ల దక్కలేదనీ యువకుడు సూసైడ్



మన గళం, అనంతపురం : ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని ఓ యువకుడు నిండు ప్రాణాలు తీసుకున్నాడు. చనిపోయే ముందు సెల్ఫీ వీడియో తీసుకొని తన గోడు వెల్లడించాడు. ఈ దారుణ ఘటన అనంతపురం జిల్లా కుడేరు మండలం గొట్టుకూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. కుడేరు మండలం గొట్టుకూరు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని అనిల్ కుమార్ (27) యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రేమించిన యువతి వదిలేసిందని, ఫ్రెండ్స్ కూడా ఎవరు లేరని వీడియోలో తెలిపాడు. అమ్మా, నాన్నలు బాగుండాలని తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌లో సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అనంతరం అక్కడే ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అనిల్ కుమార్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమత్తం తరలించారు. మృతుడిని కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్‌గా గుర్తించారు. మృతుడి వద్ద ఉన్న మొబైల్‌లోని వీడియో ఆధారంగా ప్రేమించిన యువతి వదిలేసిందని సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడు సూసైడ్ చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి కనకరత్నమ్మ కన్నుమూత

**- ఆమె మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందన - అల్లు అరవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**



మన గళం, హైదరాబాద్ : ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి అల్లు కనకరత్నమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కనకరత్నమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, అల్లు కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ ఎంతో ఆప్యాయత చూపేవారని ఆయన స్మరించుకున్నారు. ఆమె గొప్ప మాతృమూర్తి అని, తమ వదినమ్మ అయిన సురేఖ గారిని ఎంతో ప్రేమాభిమానాలతో తీర్చిదిద్దారని పవన్ కల్యాణ్ కొనియాడారు. చుట్టూ ఉన్నవారి పట్ల ప్రేమగా మెలగడం సురేఖ గారు తల్లి కనకరత్నమ్మ నుంచే నేర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. కనకరత్నమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో అల్లు అరవింద్ గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.


ఆదివారం
31 - 08 - 2025

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు. అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ ను సన్మానించారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సెప్టెంబర్ 01వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల, మునిసిపల్, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలి

– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగనుందని తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్ ల నియామకాన్ని పూర్తి చేసి, ట్రైనింగ్ కూడా పూర్తి చేశామని, అదేవిధంగా రాజకీయ పార్టీలు కూడా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అలాగే 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 237 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 2203 పోలింగ్ స్టేషన్ లు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలను కలిపితే మొత్తం 2,440 కేంద్రాలు అవుతాయన్నారు. క్రొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, స్థాన మార్పు, నామకరణ మార్పు మొదలైన వాటికి సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే, నేరుగా ఈఆర్ఓ లేదా జిల్లా ఎన్నికల అధికారికి ఇవ్వవలసిందిగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల కు సూచించారు. సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, బహుజన సమాజ్ వాదీ పార్టీ



డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్. వి. ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, ఎన్నికల విభాగం సూపరిండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

మన గళండోన్ వినాయక ఉత్సవ కమిటీ వారికి విద్యుత్ శాఖ వారి విన్నపం.

రేపు డోన్ పట్టణం యందు వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల రక్షణ కోసం పట్టణం నందు విగ్రహాలు బయలుదేరు సమయం నుండి విగ్రహాలు నిమజ్జనం పూర్తి అయ్యేంతవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర మరియు ఏఈ నాగేశ్వర రెడ్డిలు తెలియజేశారు. అలాగే విగ్రహాలు వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లను చూసుకుంటూ జాగ్రత్తగా వెళ్ళవలసిందిగా కోరడమైనది. కావున ప్రజలు, విగ్రహాల నిర్వాహకులు సహకరించవలసిందిగా కోరడమైనది. ఏమైనా అత్యవసర సమయాలలో విద్యుత్ అధికారులను 944081335, 9440813369 మరియు 9493193227 సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు





మనగళం, కర్నూలు సిటీ : వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ఆయా మండపాల్లో కొలువైన బొజ్జగణపయ్యలకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కర్నూలు నగరంలోని కొత్తపేట బాల గణేష్ కు వైసీపీ కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా బాలాజీ నగర్ సాయి బాబా టెంపుల్ కొలువుదీరిన గణనాథుని ఎస్వీ మోహన్ రెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైసీపీ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

మనగళం, కర్నూలు క్రైం: సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈమేరకు శనివారం పదవీ విరమణ పొందిన కర్నూలు పీసీఆర్ ఎస్సై పి. నిర్మల దేవి, ఏఆర్ ఎస్సై పీబీ పురుషోత్తంను ఘనంగా సన్మానించారు. ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ కేశవ రెడ్డి, ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు తదితరులు పి. నిర్మల దేవి,పురుషోత్తంకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా జ్ఞాపికను అందజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబాలతో సంతోషంగా గడపాలని, ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను కలువాలని ఈసందర్భంగా ఎస్పీ సూచించారు.



# అధికారుల మధ్య సమన్వయం అవసరం




– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరి అని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు. శనివారం ఆయన పెద్ద మార్కెట్, వినాయక ఘాట్ వద్ద మున్సిపల్ దుకాణాలు, పరిసర ప్రాంతాలు, కింగ్ మార్కెట్ కమ్యూనిటీ హాల్, కిడ్స్ వరల్డ్ వద్ద డ్రైనేజీ కాలువ ఓవర్‌ఫ్లో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న షాపుల పరిస్థితిని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తరచూ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ప్రజా సేవలో బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో వ్యవహరించాలని కమిషనర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది అనిల్, సుహైల్, రాజు, మన్సూర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా కేంద్రం కర్నూలులో కలెక్టరేట్ సమీపాన కొత్తగా కేటాయించిన ప్రెస్ క్లబ్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సందర్శించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా, సీనియర్ ఫొటోగ్రాఫర్ కరణ్, రాము, సీనియర్ రిపోర్టర్లు సత్యనారాయణ, చంద్రశేఖర్‌తో కలిసి ప్రెస్ క్లబ్ పరిసరాలను పరిశీలించారు. ఏళ్లతరబడి నెలకొన్న సమస్యను పరిష్కరిస్తూ ప్రెస్ క్లబ్‌ను కేటాయించిన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ఈ సందర్భంగా హాఫీజ్ ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. మాజీ సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి ఈ ప్రెస్ క్లబ్ ఫైల్‌ను ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా హాఫీజ్ ఖాన్ గుర్తుచేశారు. ఆయన అకాల మరణం మూలంగా ఈ ప్రక్రియ అప్పట్లో ఆగిపోయిందన్నారు. ఎట్టకేలకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు సంతోషకరమన్నారు. జిల్లా కలెక్టర్, అన్ని రాజకీయ పార్టీలు, జర్నలిస్టు సంఘాలు కలిసి అత్యాధునికంగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ నిధులతో పాటు గ్రీన్కో, జై రాజ్ స్టీల్ మరియు ఇతర కార్పొరేట్ సంస్థల సీఎస్ఆర్ నిధులు సమీకరించాలని సూచించారు. మంచి సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడాని



## ఎస్ కే బి (సన్స్ ) ఖలీల్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సాయం





మనగళం: సున్నిపెంట : సున్నిపెంటకు చెందిన శివ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో ఉన్నాడు. సాయిబాబా గుడి వినాయక విగ్రహాన్ని తెచ్చేందుకు వెళ్తూ జరిగిన ప్రమాదంలో గాయపడ్డ యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీశైలం కి చెందిన ఎస్.కే. బి. సన్స్ ) ఖలీల్ తరఫున రూ. 10,000వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటారు. బాషా,జాబిబుల్లా, ఫయాజ్, ఆర్థిక సాయాన్ని సాయి బాబా గుడి సన్నిధి లో కోటేశ్వరావుకు అందజేశారు.

## సెంట్రింగ్ పని కి వెళ్లి కుటుంబన్ని పోసించుకుంటూ తెలుగు టీచర్ అయ్యాడు..



మన గళండోన్ మండలంలోని గుమ్మకొండ గ్రామం లో కోయిల పెద్ద రాముడు గారి చిన్న గంగన్న కుమారుడు గంగన్న నిరుపేదన్ని జయించుకుంటూ ఎన్నో అవమానాలా మధ్య కుటుంబం పోసించుకుంటూ ఒక్కపూట తిని తినక కస్టపడి చదువుకొని కూడా నిరుద్యోగంతో కుటుంబాన్ని పోసించుకోలేని పరిస్థితి లో సెంట్రింగ్ పనికి వెళ్లి రోజూ వారి వేతనంతో తన కుటుంబంన్ని పోసించుకుంటూ %ఌాజ% ఉత్తిర్ణుతుడై 137 ర్యాంక్ లో మార్కులు సాధించి తన జన్మస్థలానికి (గుమ్మకొండ ) గొప్ప పేరు తెచ్చాడు దళిత కుటుంబం నుండి వచ్చి దళితత్వ నే ఎదిరించి గెలిచాడు అని గ్రామస్తులు అందరు సంతోషాన్ని వ్యక్తపరిచారు...ప్రతేకంగా వారి కుటుంబ సభ్యులలు మరియు బంధుమిత్రులు మరియు స్నేహితులు ఆనందభాష్పలతో అభినందనలు తెలిపారు...

## కర్నూల్ మండలం పీ రుద్రవరం హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం కర్నూలు: రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాలనాటి కల సాకారమయింది. హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణానదీ జలాలు చేరుకున్నాయి సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సందర్భంగా

కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి దస్తగిరి గారు కూడా కర్నూల్ మండలం %ూ%. రుద్రవరం %ఎచీూా% కెనాల్ కు జలహారతి ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భగీరథుడిలా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 14 నెలల కాలంలోనే హంద్రీనీవా కాలువలను ఆదునికీకరించి 730 కి. మీ. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి, రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించారు 2014-19 మధ్య కాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసింది ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రూ.3,870 కోట్లు విడుదల చేసి ఫేజ్1, ఫేజ్ 2 కాలువ లైనింగ్ పనులను స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించి అధికారులకు డెడ్ లైన్ విధించి మరీ పనులను పూర్తి చేయించారు సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో నిలిచిపోయే నాయకుడిలా సీఎం చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారు అని ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీ చట్టం పై అవగాహన సదస్సు





మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కర్నూలు కే వీ ర్ డిగ్రీ కళాశాల క్లస్టర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వి. వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్య అ ది, తి గా కర్నూలు సీబీఐ జిల్లా జడ్జి శోభా రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం, పై అవగాహన కల్పించారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమం లో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. రంగా రెడ్డి, కన్వీనర్ ఎస్సీ, ఎస్టీ సెల్ డాక్టర్ ఎస్. శైలజ, తెలుగు లెక్చరర్ జయ సుశీల, కల్పన లు విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మనగళం, ఓర్వకల్ : సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి సూచించారు. కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఓర్వకల్ పొదుపు భవన్ నందు నల్సా పథకములపై "న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాల్య వివాహలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రోత్సాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015, నల్సా (సంవాద్- అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశా-పిల్లల కోసం పిల్లల-స్నేహపూర్వక చట్టపరమైన సేవలు-బాల్య వివాహలను నిర్మూలించడం-2025 , నల్సా (జాగృతి - గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు. ఉచిత న్యాయ సహాయము, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ - 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను వివరించారు.



స్టాల్స్ ఏర్పాటు: కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ లు స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగినది. స్టాల్ ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. నిర్మల, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సేనయ్య, సీనియర్ న్యాయవాది జయరాజ్,మానసిక నిపుణులు డాక్టర్ సుమంత్, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, ఓర్వకల్ ఎంపీడీవో శ్రీనివాసులు , ఓర్వకల్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, ఓర్వకల్ ఎస్ఐ సునీల్ కుమార్, ఓర్వకల్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, కర్నూలు ఐసీడీఎస్ సీడీపీఓ అనురాధ, నన్నూరు హెల్త్ సెంటర్ డాక్టర్ కరుణ, ఓర్వకల్ ఏపీ ఎమ్ లు శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి, పురోహితులు, పాస్టర్లు, కాజీలు, వెలుగు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు, సచివాలయం మహిళా పోలీసులు, మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమించాలి



మనగళం, కర్నూలు సిటీ : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆ యూనియన్ జిల్లా స్థాయి వర్క్ షాపు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి రేణుక అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దాదాపు 42 రోజులు సమ్మె చేసినా, మాజీ సీఎం జగన్ మన సమస్యల పరిష్కారం కోసం కనీ సం హామీ కూడా ఇవ్వలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సంఘ సందర్భంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ నాయకులు సమ్మె శిబిరాలు దగ్గరకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని మొసలి కన్నీరు కార్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 16 నెలలైనా... ఎన్ని సార్లు విన్నపాలు ఇచ్చినా స్పందని లేదన్నారు. అదేవిధంగా కేంద్రం మన పథకానికి ఇవ్వ వలసిన నిధులు ఇవ్వకుండా తనకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. మరోపక్క ఈ దేశ సంపదను అంబానీ అలానే లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్లను అమలు చేయడానికి పూ నుకుంటుందని ధ్వజమెత్తారు. ఈ కోడ్ లు అమలు అయినట్లయితే ఎనిమిది గంటల పని దినాలు,కనీస వేతనాల కోసం ఆందోళనలు, సమ్మె చేసే హక్కు కూడా కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షు రాలు పి.నిర్మల, కార్యదర్శి వెంకట మ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పీఎస్ రాధాకృష్ణ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై అశ్రద్ధ చేసినందున తగిన మూ ల్యం చెల్లించుకుందని, కూటమి సర్కార్ స్పందించకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో యూనియన్ జిల్లా నాయకు లు బాలదుర్గమ్మ, శైలజ, ప్రభావత మ్మ,వరలక్ష్మి,ఏబీషారాణి,పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



మనగళం, నంద్యాల : డాక్టర్లు, సిబ్బంది రోగులకు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని నంద్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం పెద్ద ఎమ్మనూర్, దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల లోని ఓపీ విభాగాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. రిపోర్టులను తనిఖీ చేశారు. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించాలని సూచించారు. బాలింతతోపాటు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వారికి జేఎస్ వై, జేఎస్ఎస్ కే కార్యక్రమాల మేరకు అందాల్సిన రాయితీలు సరైన సమయములో అందించాలని, లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సంపాదకీయం

తెలుగు సాహిత్యంలో
చెరగని ముద్ర ఆరుద్ర

తెలుగు సాహిత్యంలో ఆరుద్రది ప్రత్యేక స్థానం. అపరాధ పరిశోధక నవలల నుంచి సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాల వరకు ఆరుద్ర స్పృశించని సాహితీ శాఖ లేదంటే అతిశయోక్తి కాదేమో. కవిగా, రచయితగా, కథకునిగా, పరిశోధకునిగా, నాటక కర్తగా, విమర్శకునిగా ఆరుద్ర సాహితీ సేవనం అనితరసాధ్యం. నిరంతరం నవ్యత కోసం పరితపించిన నిత్య శోధనా సక్తులు ఆరుద్ర. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర 'అభ్యుదయ రచయితల సంఘం' వ్యవస్థాపకుల్లో ఒకరు. తెలుగు సినిమా పాటకు ఓ కొత్త ఒరవడి సృష్టించిన ఆరుద్ర సంగీత దర్శకులిచ్చిన బాణీలకు అనుకూలంగా, సునాయాసంగా, సరళంగా పాటలు రాయగలిగారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. 1925 ఆగస్టు 31న విశాఖ పట్టణంలో ఆరుద్రా నక్షత్రాన జన్మించిన ఆరుద్ర పండిత వంశంలో పుట్టడం భూమికగా బాల్యం నుంచీ సాహిత్యంపై మక్కువ కలిగి, పట్టు చిక్కించు కున్నారు. తెలుగుతో పాటు అనేక భాషల్లోనూ పాండిత్యం సంపాదించారు. విశాఖపట్నం ఎ.వి.యన్. కాలేజీ ఉన్నత పాఠశాలలో, విజయ నగరంలో యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి 1943-47 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్?లో గుమ్మస్తాగా పని చేశారు. మద్రాస్ కు మకాం మార్చి, ఆనందవాణి అనే పత్రికకు రెండేళ్ళు సంపాదకునిగా పనిచేసారు. 1949 లో సినీరంగ ప్రవేశం చేసి, అనేక సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. 1954 లో ప్రఖ్యాత రచయిత్రి అయిన రామలక్ష్మిని వివాహ మాడారు. చిత్తూరు నాగయ్య నటించిన 'బీదలపాట్లు' చిత్రంలో తొలిసారి ఆరుద్రకు సినీ పాటల రచనకు అవకాశం వచ్చింది. అందులో ఆయన రాసిన "ఓ చిలుకరాజా నీ పెళ్ళెపుడయ్యా" పాట అలరించింది. ఆరుద్ర గురించి తెలిసిన ప్రఖ్యాత హిందీ నటులు రాజ్ కపూర్ తన 'ఆహ్' చిత్రాన్ని తెలుగులో డబ్బింగ్ చేస్తూ, ఆయననే రచయితగా ఎంచుకోగా, రాజ్ కపూర్ 'ప్రేమ లేఖలు' తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. అందులో ఆరుద్ర పలికించిన పాటలన్నీ జనాన్ని మురిపించాయి. "పందిట్లో పెళ్ళవుతున్నాదీ%ొ% కనువిందవుతున్నాదీ" పాట విశేషాదరణ పొందింది. నాటి రోజుల్లో పెళ్లి పందిళ్ళలో బాజా భజంత్రీల ద్వారా బాగా వినిపించేది. ఆరుద్ర వందలాదిగా గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసాలు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు... ప్రధానంగా సినీ గీతాలు ఒక్కటే మిటి, సకల సాహితీ ప్రక్రియల్లో వైవిధ్య రచనల్లో సాటిలేని మేటి అనిపించుకున్నారు. త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలతో పాటు వెన్నెల - వేసవి, దక్షిణ వేదం, జైలు గీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీకృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూపకాలుతో పాటు కథలనూ, నవలలనూ కూడా రాశారు. మేధస్సునే కాక, ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి రచించిన సమగ్ర ఆంధ్ర సాహిత్యం ( 14 సంపు టాలు) ఆరుద్ర పరిశోధనా దృష్టికి పరాకాష్ఠ. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతి వాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి నిదర్శనాలు. సంగీతం పైనా, నాట్యం, ఇతర కళలపై సాధికారికంగా రచించిన వ్యాసాలు, చదరంగం అంశాన్ని దశాబ్ధాలకు పూర్వమే ఒక గ్రంథస్థం చేయడం ఆరుద్రలోని ప్రత్యేకతకు నిదర్శనం. అంతేకాదు, ఆరుద్ర క్లబ్ పాటలు కూడా విశేష సినీ ప్రేక్షకుల ఆదరణకు పాత్రాలు అయినాయి. మ్ము మ్ము మ్ము ముద్దంటే చేదా ఇపుడా ఉద్దేశం లేదా?, తీస్కో కోకాకోలా ఏస్కో రమ్ము సారాబీ మసక మసక చీకటిలో మల్లెతోట వెనకాలబీ మొదటి పెగ్గులో మజా - వేడి ముద్దులో నిషా లాంటి పాటలెన్నో ఆరుద్రనే రాశారా అన్న అనుమానం కలిగేలా చేశాయి. తెలంగాణ పోరాట ఇతివృత్తం నేపథ్యంలో రాసిన త్వమేవాహం క చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర...ఇతను 'ఆరుద్ర' కాదు, 'ఆరో రుద్రుడు' అని శ్రీశ్రీ చేత శ్లాఘించ బడిన గొప్ప వ్యక్తి ఆయన. తెలుగు సాహితీ పుస్తకంలో చెరగని సంతకం చేసిన ఆరుద్ర... మహాకవి శ్రీశ్రీకి మేనల్లుడు, ప్రఖ్యాత తెలుగు రచయిత్రి కె.రామలక్ష్మికి పతి దేవుడు. 1998 జూన్ 4న ఆరుద్ర ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి సి.బెళగల్ చెందిన రుద్రమోహన్ కుమారుడు చందు విద్యుత్ షాకు మృతి





మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని సి బెళగల్ మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి సి బెళగల్ నందు గణేష్ నిమర్జనం వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది కరెంట్ షాక్ తగిలి యువకుడు చంద్ర 18 మృతి చెందాడు ట్రాక్టర్లో నిమర్జనం కొరకు వినాయకుడు తరలిస్తుండగా చీకట్లో పైన ఉన్న విద్యుత్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది చందు సి.బెళగల్ మండల కేంద్రంలో రుద్రమోహన్ కుమారుడు చందు విద్యుత్ షాక్ కు గురైన తర్వాత కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారని సి బెళగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి ద్వారా సమాచారం రావడంతో హాస్పిటల్ కు చేరుకున్న మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారు కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు హాస్పటల్లో చందు కోలుకోలేక తుది శ్వాస విడిచాడు. తమ కుమారుడు చందు ఇక లేడన్న విషయాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు కుటుంబ సభ్యులంతా శోకసంద్రంలో మునిగారు. తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని వారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు వారితోపాటు మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సి బెళగల్ గ్రామ సర్పంచ్ పాండురంగన్న తదితరులు ఉన్నారు.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్

మన గళం : అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.



## ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు.. ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్..

మన గళం : ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ సంవత్సరం సేల్‌ను గతేడాది కంటే పెద్ద ఎత్తున నిర్వహించాలని కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఏ ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్ ఉంటుంది అనే వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించలేదు. ఈ సేల్ సాధారణంగా ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ సమయాల్లో జరుగుతుంది. ఈ సేల్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆపిల్ ఐఫోన్‌లపై లభించే ఆఫర్లు. ఈ సంవత్సరం విడుదలైన ఐఫోన్ 16 సిరీస్ ధర భారీగా తగ్గుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ 16 బేసిక్ వేరియంట్‌ను రూ. 49,999కి కొనుగోలు చేయవచ్చని ట్విట్టర్, రెడ్డిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల స్టాక్‌ను క్లియర్ చేయడానికి కూడా మంచి ఆఫర్లను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 సిరీస్పై కూడా భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విడుదల కానున్న శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మోడల్‌ను కూడా ఈ సేల్‌లో మంచి ధరకు కొనుగోలు చేయవచ్చని నివేదికలు చెబుతున్నాయి.




## భారత్‌లో జపాన్ పెట్టుబడుల సునామీ.. ఖనిజ వనరులపై కుదిరిన ఒప్పందం

మన గళం :జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం(ఆగస్టు 29) భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు.

# గులాబీలతో రెట్టింపు సౌందర్యం..!



మన గళం : ఆరోగ్యం : ఇలా చేస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడడంలో కూడా గులాబీలు అద్భుత ప్రయోజనాలు కలిగి ఉంది. ముఖ్యంగా నాటు గులాబీలు సౌందర్య సాధనాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. గులాబీ రేకుల్లోని గుణాలు శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగిస్తుంది. గులాబీ రేకుల ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరిసే చర్మం కోసం చాలా మంది గులాబీ రేకులను ఉపయోగిస్తారు. అయితే దీన్ని జుట్టుకు కూడా ఉపయోగించవచ్చని మీకు తెలుసా..? గులాబీలు ఆరోగ్యంతో పాటు అందానికి, ఆకర్షణీయమైన, బలమైన జుట్టు కోసం కూడా గులాబీ రేకులు ఉపయోగించవచ్చు. గులాబీ రేకులు శరీరం నుండి మలినాలను క్లియర్ చేయడంతో పాటు జీవక్రియను మెరుగుపరిచే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఈ గులాబీలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. రోజు కొన్ని తాజా గులాబీ రేకులను తినడం వల్ల ఇంద్రియాలను సంతృప్తిపరుస్తాయి. ఫలితంగా సహజమైన మార్గంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గులాబీ పూలు కేవలం అందానికి, అలంకరణకు మాత్రమే కాదు.. పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాల నిధి. గులాబీ పూ రేకులలో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. గులాబీలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో ఐరన్, విటమిన్ సి, ఎ, సోడియం, కాల్షియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు లభిస్తాయి. స్కాల్ప్‌లో దురద, మంట, దద్దుర్లు నుండి రక్షిస్తాయి. గులాబీ రేకులను మీ జుట్టుకు అప్లై చేయడం వల్ల మీ స్కాల్ప్ చాలా కాలం పాటు హైడ్రేట్‌గా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. జుట్టు పెరుగుదల కోసం గులాబీ రేకులను ఉపయోగించవచ్చు. దీని కోసం, కొన్ని గులాబీ రేకులను తక్కువ మంటపై ఉడికించుకోవాలి. ఇలా చల్లారిన తర్వాత దానితో తలకు మసాజ్ చేయాలి. గులాబీ రేకుల హెయిర్ మాస్క్ కోసం దానిని రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌లో కలబంద జెల్, పెరుగు కలుపుకోవాలి. వారానికి ఒకటి లేదా రెండుసార్లు జుట్టుకు అప్లై చేయండి. రోజ్‌మెరీ హెయిర్ ఆయిల్‌లో గులాబీ రేకులను వేసి అప్లై చేయవచ్చు. దీని కోసం, మీరు గులాబీ రేకులను మెత్తని పేస్ట్‌లా చేసుకుని ఆయిల్ కలిపి జుట్టుకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. గులాబీ రేకులతో హెయిర్ స్ప్రేని కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం కొన్ని గులాబీ రేకులను రెండు గ్లాసుల నీటిలో వేసి మరిగించుకుని చల్లార్చి స్ప్రే బాటిల్‌లో నిల్వ చేసుకుని వాడొచ్చు. కొబ్బరి నూనెలో గులాబీ రేకులను కలిపి వేడి చేసి, చల్లరిన తరువాత తలకు రాసుకోవటం వల్ల మెదడు చల్లబడి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడడంలో కూడా గులాబీలు అద్భుత ప్రయోజనాలు కలిగి ఉంది.

# అందానికి ఆవిరి



మన గళం : ఆరోగ్యం దాడిచేస్తాయి. కొన్నిరకాల రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయి. సహజసిద్ధమైన ఉత్పత్తులు ధర ఎక్కువ. ఇంట్లోనే తయారు చేసుకుందామంటే.. శ్రమ ఎక్కువ. ఈ సమస్యలన్నిటికీ 'ఆవిరి' చెక్ పెడుతుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. రెండు రోజులకు ఒకసారి ముఖానికి ఆవిరి పట్టిస్తే.. అందం రెట్టింపు అవుతుంది. ఆవిరి పట్టడం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. లోపలి పొరల్లో పేరుకున్న దుమ్మూ, ధూళి తొలగిపోతుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను తొలగించడంలో ఆవిరి సమర్థంగా పనిచేస్తుంది. బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్‌నూ ఆవిరి నిర్మూలిస్తుంది. రెగ్యులర్‌గా ఆవిరి పడితే.. ముఖంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. చర్మం బిగుతుగా మారడంతోపాటు ముఖం సహజసిద్ధమైన కాంతిని సంతరించుకుంటుంది. ఆవిరి పట్టడం వల్ల కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా, చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది. రకరకాలుగా.. రెండు గ్లాసుల నీటిలో కొన్ని గులాబీ రేకులు వేసి మరిగించాలి. ఆ నీటితో ఆవిరి పడితే.. ముఖం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది. రెండు గ్లాసుల నీటిని వేడిచేసి.. అందులో గ్రీన్‌టీ బ్యాగును ఉంచి ఆవిరి పట్టుకోండి. దీంతో ముఖ వర్చస్సు పెరుగుతుంది. నీటిలో రెండుమూడు తులసి ఆకులతోపాటు చిటికెడు పసుపు కలిపి ఆవిరి పడితే.. మొటిమలు తగ్గుముఖం పడుతాయి. చర్మం మెరిసిపోతుంది. ఆవిరి పట్టే నీటిలో రెండు చుక్కల కొబ్బరి నూనె వేస్తే.. చర్మం ఎక్కువ సమయంపాటు తేమగా ఉంటుంది. అయితే, ఎగ్జిమా, సొరియాసిస్, డెర్మటైటిస్ లాంటి సమస్యలు ఉన్నవారు 'ఆవిరి'కి దూరంగా ఉండటమే మంచిది.

# ఒకే ఒక్క తమల పాకుతో ఎన్నో సమస్యలకు చెక్..



మన గళం : ఆరోగ్యం : మనకు ఈజీగా లభించే వాటిల్లో తమల పాకులు కూడా ఒకటి. తమల పాకులను సంప్రదాయానికి చిహ్నంగా వాడతారు. ఎలాంటి ఫంక్షన్స్, పెళ్లిళ్లు, పూజలకు తమల పాకులే ముందు ఉండాలి. కానీ తమల పాకులతో ఎన్నో అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడొచ్చు.. ఇంట్లో ఎలాంటి ఫంక్షన్స్ అయినా, పెళ్లిళ్లు అయినా, గుడికి వెళ్లినా, పూజలు చేసినా తమల పాకులు ఉండాల్సిందే. తమల పాకులు సంప్రదాయానికి పెట్టింది పేరు. తమల పాకు లేకుండా ఎలాంటి పేరంటం ఇవ్వరు. కనీసం ఒక ఆకు అయినా పేరంటంలో కలిపి ఇస్తారు. కేవలం ఇది ఆకు అనుకుంటే మాత్రం పొరపాటే. ఈ ఆకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమల పాకుతో ఎన్నో సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తమల పాకును పాక్ ఆకు అని పిలుస్తారు. ఇంతకు ముందు పెళ్లిళ్లు, ఫంక్షన్స్‌లో పాన్ ఇచ్చేవారు. ఇప్పటికీ ఆ సంప్రదాయం కొనసాగుతుంది. భోజనం చేసిన తర్వాత తమల పాకు నమిలి తింటే ఎంతో ఆరోగ్యమని పెద్దలు కూడా చెబుతూ ఉంటారు. తమల పాకు తినడం వల్ల చర్మం, జుట్టు, మొత్తం శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో అనేక యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి అనేక సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. నోటి ఆరోగ్యాన్ని, ఒత్తిడిని తగ్గించడంలో, జీర్ణ క్రియ మెరుగు పరచడంలో, చర్మ ఆరోగ్యం, జుట్టు ఆరోగ్యం, డయాబెటీస్ కంట్రోల్, గాయాలను నయం చేయడంలో ఇలా అనేక రకాలుగా తమల పాకు ఉపయోగ పడుతుంది.



# బెల్లంతో చేసిన లడ్డూలు ఆరోగ్యమా?



మన గళం : ఆరోగ్యం :చలికాలంలో నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలను తింటే మేలు జరుగుతుంది. ఇది శరీరంలో వేడిని నిర్వహించి, జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చలికాలంలో నువ్వులు, బెల్లం తినడం వల్ల చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జుట్టులో మెరుపును కాపాడుతుంది. వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తుంది. శీతాకాలంలో ప్రజలు ఎక్కువగా సీజనల్ వ్యాధుల బారినపడుతుంటారు. తరచూ జలుబు, దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర వంటివి వెంటాడుతుంటాయి. అయితే, ఇలాంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే..శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం మందపాటి దుస్తులు వేసుకుంటే సరిపోదు. శరీరానికి అంతర్గతంగా కూడా వేడిని అందించాల్సిన అవసరం ఉంది. దీని కోసం, నువ్వులు తినడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరాన్ని లోపల నుంచి వేడిగా మారుస్తుంది. కాబట్టి మీరు మీ ఆహారంలో తెల్ల నువ్వులను చలికాలంలో కచ్చితంగా చేర్చుకోవాలి. నువ్వులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుంచి వెచ్చగా ఉంటుంది. బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ ఉంటాయి. అదే సమయంలో, నువ్వులు ఆరోగ్యానికి మేలు చేసే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌తో పాటు ప్రోటీన్, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చలికాలంలో నువ్వులు, బెల్లం మిశ్రమం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది తగినంత మొత్తంలో ఫైబర్‌ను అందిస్తుంది. దాంతో జీర్ణ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. ఈ రెండింటిలోనూ ఐరన్ తగినంత పరిమాణంలో లభిస్తుంది. నువ్వులు, బెల్లం తినడం వల్ల రక్తహీనత తొలగిపోతుంది. రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వులలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటుంది. దీన్ని తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చలికాలంలో నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలను తింటే మేలు జరుగుతుంది. ఇది శరీరంలో వేడిని నిర్వహించి, జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చలికాలంలో నువ్వులు, బెల్లం తినడం వల్ల చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జుట్టులో మెరుపును కాపాడుతుంది. వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తుంది.

# ఈ ఆకుల్ని ఇలా వాడారంటే.. కిడ్నీల్లో రాళ్లను కరిగించేస్తాయి..



మన గళం : ఆరోగ్యం : ఈ మధ్య కాలంలో కిడ్నీల్లో రాళ్ల సమస్యలతో బాధ పడేవారి సంఖ్య బాగా పెరుగుతుంది. సరైన ఆహారం, నీటిని తీసుకోని కారణంగా కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయి. ఈ రాళ్లు అంత త్వరగా కరగవు. ఈ సమస్యను మందులు, శస్త్ర చికిత్సతోనే కాకుండా.. ఈ ఆకులతో కూడా తగ్గించుకోవచ్చు. ప్రస్తుత కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఏదో ఒక సమస్యతో జనం ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది కిడ్నీలకు సంబంధించిన సమస్యలతో బాధ పడుతున్నారు. అనేక కారణాల వల్ల కిడ్నీల రాళ్లు వస్తున్నాయి. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడితే.. చాలా నొప్పిగా ఉంటుంది. ఈ నొప్పిని భరించడం చాలా కష్టం. మందులతోనే కాకుండా పలు రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల కూడా కిడ్నీల్లో రాళ్ల సమస్యను తగ్గించుకోవచ్చు. ఇందుకు బిర్యానీ ఆకు ఎంతో చక్కగా పని చేస్తుంది. బిర్యానీ ఆకుతో ఎన్నో రకాల సమస్యలు రాకుండా చేసుకోవచ్చు. బిర్యానీ ఆకులు వేసి మరిగించిన నీటిని తాగడం వల్ల మూత్ర పిండాల్లో రాళ్లను కరిగించుకోవచ్చు. నొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. బిర్యానీ ఆకుల్ని చిన్న ముక్కలుగా కట్ చేసి.. టీ రూపంలో కూడా తయారు చేసుకుని తాగవచ్చు. బిర్యానీ ఆకులు వేసి మరిగించిన నీటిని టీ రూపంలో కూడా సేవించవచ్చు. కావాలంటే ఇందులో తేనె కలుపుకుని తాగవచ్చు. బిర్యానీ ఆకులను ఎండబెట్టి పొడిలా చేసి కూడా వేడి నీటిలో వేసి మరిగించి తీసుకున్నా మంచి ఉపశమనం పొందుతారు. ఈ నీటిని తరచూ తాగితే.. శస్త్ర చికిత్స అవసరం లేకుండా రాళ్లు కరిగిపోతాయి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## జన నాయకుడుని ఎలా అర్థం చేసుకోవాలి

మన గళం, సినిమా : రాజకీయ రంగప్రవేశానికి ముందు తన చివరి సినిమాగా విజయ్ ప్రకటించిన జన నాయకుడు వచ్చే ఏడాది జనవరి 9 విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అదే రోజు ప్రభాస్ ది రాజా సాబ్ వస్తుందని నిన్న నిర్మాత టిజి విశ్వప్రసాద్ ప్రకటించడంతో తమిళనాడు, కేరళ, కర్ణాటక బయ్యర్లు టెన్షన్ పడుతున్నారు. ఎందుకంటే వాళ్ళు ఒకే రోజు ఈ క్లాష్ కోరుకోవడం లేదు. జన నాయకుడుని తక్కువంచనా వేస్తున్నారా అంటూ విజయ్ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రభాస్ అభిమానులను రెచ్చగొట్టడం కనిపిస్తోంది. రిలీజ్ డేట్ దగ్గరయ్యే కొద్దీ ఇవి మరింత వింత రూపాల్లోకి మారతాయని వేరే చెప్పనక్కర్లేదు. ఇక్కడ సమస్య ఏంటంటే ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్కరు స్ట్రాంగ్ గా ఉండటం. విజయ్ కోసం తమిళనాడు ఎగ్జిబిటర్లు సంపూర్ణ మద్దతుతో ఎక్కువ థియేటర్లు వచ్చేలా చూస్తారు. అయితే పొలిటికల్ గా అధికార పార్టీతో వైరం పెట్టుకున్న విజయ్ కు ముఖ్యమంత్రి స్టాలిన్, డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్ తో టర్మ్స్ సరిగా లేవు. తమిళనాడులో ఏ సినిమాకైనా డిస్ట్రిబ్యూషన్ పరంగా ఆధిపత్యం చెలాయిస్తున్న రెడ్ జయంట్ కంపెనీ వీళ్లదే. దీని మద్దతు లేకుండా ఎక్కువ స్క్రీన్లు రాబట్టుకోవడం కష్టం. అందుకే ఇది రాజా సాబ్ కు మేలు చేకూర్చే పరిణామం అవుతుందని విశ్లేషకుల అంచనా. సరే ఇదంతా ఎంత చేసినా విజయ్ ఫాలోయింగ్ ముందు అవి నిలవడం కష్టమే కానీ జన నాయకుడుకి ఇప్పుడు హైప్ లేనట్టు కనిపించినా రిలీజ్ టైంకి లెక్కలు మారిపోతాయి. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేకేననే ప్రచారం ఎప్పటి నుంచో జరుగుతోంది.

## జయకృష్ణ కోసం మహేష్ బాబు ఫార్ములా



మన గళం, సినిమా : ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీకి రంగం సిద్ధమవుతోంది. స్వర్గీయ రమేష్ బాబు కొడుకు జయకృష్ణ తెరంగేట్రం కోసం గ్రౌండ్ రెడీ చేశారు. ఆరెక్స్ 100, మంగళవారం ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా ద్వారా రవీనాటాండన్ కూతురు రషా తదాని టాలీవుడ్ కు పరిచయం కానుంది. ఇంకా ప్రాజెక్టుని అధికారికంగా ప్రకటించకపోయినా తెరవెనుక లాంఛనాలన్నీ ఒక కొలిక్కి వచ్చాయట. శ్రీనివాస మంగాపురం టైటిల్ ని దాదాపు లాక్ చేసినట్టు చెబుతున్నాడు. ఇదిలా ఉండగా కీలకమైన పాత్ర కోసం కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఒకే చెప్పారనే వార్త అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది.కొంచెం లోతుగా వెళ్తే మరిన్ని వివరాలు తెలుస్తున్నాయి. జయకృష్ణ లాంచింగ్ వ్యవహారాలు చూస్తున్న మహేష్, నమ్రతలు అతని కోసం మరీ సాఫ్ట్ లవ్ స్టోరీ కాకుండా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సబ్జెక్టుకే ఓకే చెప్పారట. అంటే మహేష్ బాబు సోలో హీరోగా డెబ్యూ చేసిన రాజకుమారుడు తరహాలో ఒక కంప్లీట్ ప్యాకేజీతో అన్ని ఉండేలా చూసుకున్నారని వినికిడి. బడ్జెట్ విషయంలో రాజీ ఉండదట. మోహన్ బాబు పాజిటివ్ గా స్పందించడానికి కారణముంది. గతంలో కృష్ణ, మహేష్ బాబుతో కలిసి ఆయన కొడుకు దిద్దిన కాపురం లాంటి సూపర్ హిట్స్ లో నటించారు. రమేష్ బాబుతో తెరను పంచుకున్న అనుభవముంది. ఇప్పుడు జయకృష్ణ అంటే మూడో జనరేషన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అరుదైన జ్ఞాపకం మిగులుతుంది. కొంచెం నెగటివ్ షేడ్ ఉంటుందని వినికిడి. క్లైమాక్స్ మాత్రం అజయ్ భూపతి స్టైల్ లో ఎవరూ ఊహించని ట్విస్టులతో ఉంటుందని, మహేష్ ఇంప్రెస్ కావడానికి కారణం అదే అంటున్నారు.

## నాగార్జున ఫ్యాన్స్ గ్రహించాల్సింది ఇదే



మన గళం, సినిమా : ఈ రోజు కింగ్ నాగార్జున 66 పడిలో అడుగు పెట్టారు. ఇంత వయసు వచ్చినా ఇప్పటికీ చార్మ్, చలాకీదనంతో హుషారుగా ఉండే అక్కినేని హీరో గత కొంత కాలంగా ట్రాక్ మార్చి ప్రత్యేక పాత్రల మీద దృష్టి పెట్టడం చూశాం. కూలీలో విలన్ గా కనిపించారు. కుబేరలో మోసాలు చేయడానికి సిద్ధపడే ఆఫీసర్ గా మెప్పించారు. బ్రహ్మాస్త్రలో కీలక మలుపుకు కారణమయ్యే క్యారెక్టర్ లో జీవించారు. అయితే ఈ మూడు సినిమాల్లో నాగ్ పాత్ర చనిపోవడం తెలిసిందే. ఇదే అభిమానుల్లో కొంత అసంతృప్తికి దారి తీస్తోంది. సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు లాంటి కమర్షియల్ ఎంటర్ టైనర్లు తీయాలని కోరుతున్నారు. ఇక్కడ ఫ్యాన్స్ గమనించాల్సిన విషయాలు కొన్నున్నాయి. మొదటిది ఏఎన్ఆర్ లెగసీని నాలుగు దశాబ్దాలు విజయవంతంగా మోసిన నాగార్జున ఇప్పుడా బాధ్యతను నాగచైతన్య, అఖిల్ పంచుకోవాలని చూస్తున్నారు. నటన పరంగా తాను కొత్తగా ప్రూవ్ చేయాల్సింది ఏమి లేదు కాబట్టి డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయడం ద్వారా కొత్త జనరేషన్ ప్రేక్షకులకు ఇంకాస్త దగ్గరవొచ్చనే ఆలోచన ఆయనది. అమితాబ్ బచ్చన్ లాగా ఆరు పదుల వయసులో చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రాధాన్యం ఉందనిపిస్తే చాలు నటించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. సరిగా వాడటం వాడుకోకపోవడం దర్శకుల చేతుల్లో ఉంటుంది. నాగ్ సమకాలీకులు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ ఇప్పటికీ సోలోగా మాస్ సినిమాలు చేస్తున్నారు నిజమే. కానీ నాగార్జునకు ప్రయోగాలు చేయడం కొత్త కాదు. శివ తర్వాత ఏడెనిమిది ఫ్లాపులు వచ్చాయి. అవన్నీ టాలీవుడ్ కు పరిచయం లేని డైరెక్టర్లతో చేసిన ఎక్స్ పరిమెంట్లే. అన్నమయ్యలో భక్తుడిగా నటించడం వెనుక ఇమేజ్ పణంగా పెట్టిన పెద్ద సాహసం ఉంది.



## 20 ఏళ్ళ సినిమాకు ఇంత రేటింగా

మన గళం, సినిమా : మన దర్శకులు ఏం మిస్సవుతున్నారో అప్పుడప్పుడు శాటిలైట్ ఛానల్స్ గుర్తు చేస్తూ ఉంటాయి. ఓటిటిలో వచ్చాక వీటిని చూడటం తగ్గిన మాట వాస్తవమే కానీ ఇప్పటికీ కొన్ని కోట్ల మధ్యతరగతి ఇళ్లకు కేబుల్ కనెక్షనే ప్రధాన వినోద సాధనం. అందుకే నిర్మాతలకు ఇంకా ఆదాయ వనరుగా ఉంది. అయితే ఈ మధ్య కాలంలో పెద్ద పెద్ద ప్యాన్ ఇండియా మూవీస్ కి సైతం భారీ టిఆర్పి రేటింగ్స్ రావడం లేదు. వందల కోట్లు కొల్లగొట్టిన పుష్ప 2, సంక్రాంతికి వస్తున్నాంలు బుల్లితెరపై మాత్రం అల వైకుంఠపురములో, టెంపర్, సరిలేరు నీకెవ్వరులను దాటలేకపోయాయి. ఇప్పుడు మనం చెప్పుకునే ముచ్చట వాటి గురించి కాదు. ఇటీవలే జెమిని ఛానల్ లో వెంకటేష్ పాత సినిమా సంక్రాంతి టెలికాస్ట్ అయ్యింది. ఇప్పటికే ఎన్ని వందలసార్లు ప్రసారం చేసుంటారో లెక్క చెప్పడం కష్టం. అయినా సరే జనాలు దీన్నే అతుక్కుపోయి చూశారు. అర్బన్ రూరల్ కలిపి ఏకంగా 6.08 రేటింగ్ సాధించింది. దానితో పాటు ఇతర ఛానల్స్ లో ప్రసారమైన నాగచైతన్య తండేల్ 5.08, సిద్దు జొన్నలగడ్డ జాక్ 4.45 తెచ్చుకోవడం గమనార్హం. కేవలం అర్బన్ మాత్రమే తీసుకుంటే సంక్రాంతి (5.23) కన్నా తండేల్ (5.32), జాక్ (5.80) ముందంజలో ఉన్నాయి. అంటే సిటీలు కాకుండా పట్టణాలు, గ్రామాల్లో సంక్రాంతిని ఎగబడి చూశారని అర్థమవుతోంది. 2005లో విడుదలైన సంక్రాంతి అప్పట్లో బ్లాక్ బస్టర్ అయ్యింది. తమిళ మూవీ ఆనందంని నాలుగేళ్ల తర్వాత రీమేక్ చేసినా తెలుగు ప్రేక్షకులు పట్టం గట్టారు. వెంకటేష్ కున్న బలమైన ఫ్యామిలీ ఫాలోయింగ్ థియేటర్లను హౌస్ ఫుల్స్ చేసింది.

## సుమ కొడుక్కి సరైన కాంబో దొరికింది

మన గళం, సినిమా : యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల సంతానం రోషన్ కనకాల డెబ్యూ మూవీ బబుల్ గమ్ డిజాస్టర్ కావడంతో కుర్రాడు బాగానే గ్యాప్ తీసుకున్నాడు. త్వరలో మోగ్లీగా రాబోతున్నాడు. రామ్ చరణ్ తో టీజర్ లాంచ్ చేయించి జనాల దృష్టిలో పడేలా చేశారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం కావడంతో బడ్జెట్ భారీగా పెట్టిన వైనం కనిపించింది. రెండు నిమిషాల వీడియోలో కథేంటో చెప్పేశారు. అడవిలో ఉండే కుర్రాడు డబ్బున్న అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆమె మీద ఒక పోలీస్ ఆఫీసర్ కన్ను పడుతుంది. దీంతో ఆ అబ్బాయి మీద దాడులు మొదలవుతాయి. అయితే మోగ్లీ అంత ఆషామాషీగా లొంగే రకం కాదు. మోగ్లీ అసలు ఆకర్షణ దర్శకుడు సందీప్ రాజ్. కలర్ ఫోటో లాంటి జాతీయ అవార్డు సాధించిన సినిమా ఇచ్చాక చాలా విరామం తీసుకున్నాడు. మధ్యలో కథలు ఇవ్వడం, నటించడం చేశాడు కానీ డైరెక్షన్ కు మాత్రం ఎక్కువ టైం పట్టింది అయితే మోగ్లీ చాలా స్పెషల్ గా ఉంటాడని, బెస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తానని హామీ ఇస్తున్నాడు. విజువల్స్ గట్రా చూస్తుంటే కంటెంట్ ఫ్రెష్ గా అనిపిస్తోంది. లైన్ పరంగా మరీ కొత్తదనం అనిపించకపోయినా నగరానికి నట్టడివికి ఎలా ముడిపెట్టారనే పాయింట్ మాస్ ఆడియన్స్ ని టార్గెట్ చేసుకోవచ్చు. పరాక్రమం దర్శకుడు బండి సరోజ్ ఇందులో విలన్ గా నటించడం విశేషం. రోషన్‌కు మోగ్లీ హిట్టు కావడం చాలా అవసరం. ఎందుకంటే దీంతో ప్రూవ్ చేసుకుంటే కెరీర్ కు బలమైన నాంది పడుతుంది. సుమ, రాజీవ్ కనకాల ఎంత సెలబ్రిటీలు అయినా వాళ్లకు థియేటర్ ఆడియన్స్ వచ్చేంత ఫ్యాన్ ఫాలోయింగ్ లేదు.



## చివరి ఓవర్లో సిక్సులు కొట్టాల్సిందే

మన గళం, సినిమా : నారా రోహిత్ ని సోలో హీరోగా చూసి చాలా కాలమయ్యింది. అందుకే సుందరకాండ మీద గంపెడాశలు పెట్టుకున్నాడు. లక్కీగా టాక్ పాజిటివ్ గా వచ్చింది. మరీ ఎక్స్ ట్రాడినరి అనలేదు కానీ ఈ మాత్రం బాగుంటుందని కూడా చాలా మంది ఊహించకపోవడంతో చిన్న సర్ప్రైజ్ అనిపించింది. కానీ కలెక్షన్లు పెద్దగా లేకపోవడం విచిత్రం. మాములుగా ఇలాంటి చిన్న సినిమాలకు మౌత్ టాక్ మెల్లగా స్ప్రెడ్ అవుతూ రెండో రోజుకల్లా పికపవుతాయి. ఇది చాలాసార్లు జరిగింది. కానీ సుందరకాండకు అలాంటి సూచనలు కనిపించలేదు. దీంతో టీమ్ వెంటనే రంగంలోకి దిగి సక్సెస్ మీట్ పెట్టి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్లు షురూ చేసింది.సమస్యల్లా రోహిత్ కు హీరోగా మార్కెట్ ఎప్పుడో డౌన్ అయిపోవడం. అతని టేస్ట్ మీద ఆడియన్స్ కి గౌరవమున్నా అది థియేటర్ కు వెళ్లి టికెట్లు కొనేంత కాదు. అదిరిపోయిందనే మాట వస్తే తప్ప అంత సులభంగా కదలరు. సుందరకాండకు ఇదే ఇబ్బందిగా మారింది. ఈశ్వర్ హీరోయిన్ శ్రీదేవి రీ ఎంట్రీ, లియోన్ జేమ్స్ సంగీతం, కమెడియన్ సత్య లాంటి ఎలిమెంట్స్ మరీ ఎక్కువ ఆసక్తిని కలిగించలేకపోయాయి. స్టోరీ పాయింట్ కూడా కొంచెం డిఫరెంట్ గా తీసుకోవడం అన్ని వర్గాల ప్రేక్షకులను కనెక్ట్ చేయించడంలో కొంచెం తడబడింది. ఇవన్నీ కొంచెం ప్రతికూలంగా ప్రభావం చూపించిన మాట వాస్తవం. అందుకే వీకెండ్ ని కీలకంగా భావించిన సుందరకాండ బృందం సక్సెస్ టూర్ తో ఆడియన్స్ ని కలుసుకోబోతోంది. వైజాగ్, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఇలా మొత్తం ఏపీ నగరాలను ఒక రౌండ్ వేయబోతోంది. ఇప్పుడు కనక పికప్ అయితే సెప్టెంబర్ 5 ఘాటీ, మదరాసి వచ్చేదాకా మంచి ఛాన్స్ ఉంటుంది. ఈ వారం రిలీజైన వాటిలో మలయాళం డబ్బింగ్ కొత్త లోక కొంచెం డీసెంట్ టాక్ తో మొదలవ్వగా మిగిలినవి ఎదురీదుతున్నాయి. మరి సుందరకాండ చివరి ఓవర్ లాంటి ఈ అవకాశాన్ని ఎలా వాడుకుంటుందో, జనాన్ని ఎలా రాబడుతోందో



## హాట్‌కేకుల్లా అమ్ముడైన భారత్ వర్సెస్ ఆసీస్ వన్డే సిరీస్ టిక్కెట్లు!




మన గళం, అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న భారత్–ఆస్ట్రేలియా వన్డే సిరీస్ టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడుపోయాయి. కోహ్లీ, రోహిత్ శర్మల తిరిగి రాకతో డిమాండ్ పెరిగింది. సిడ్నీ, కాన్బెర్రా మ్యాచ్‌లకు పబ్లిక్ టిక్కెట్లు కూడా ముందుగానే బుక్ అయ్యాయి. పెర్త్, అడిలైడ్, సిడ్నీలో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. అక్టోబర్ 19 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఆరంభం కానుంది. ఈ సిరీస్‌కు ఇంకా 50 రోజులపైనే సమయం ఉన్నా.. అప్పుడే ఈ సిరీస్‌కు సంబంధించి భారతీయ జోన్ టిక్కెట్లు అమ్ముడైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. సిడ్నీ, కాన్‌బెర్రా మ్యాచ్‌లకు పబ్లిక్ టిక్కెట్లు కూడా ముందుగానే బుక్ చేసుకున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. అక్టోబర్ 19న పెర్త్‌లో జరిగే తొలి వన్డేతో ప్రారంభమయ్యే ఈ పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. "ఎనిమిది వేదికలలోని భారతీయ అభిమానుల జోన్లకు టిక్కెట్లు అమ్ముడుపోవడం పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం" అని క్రికెట్ ఆస్ట్రేలియా ఈవెంట్స్ అండ్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ జోయెల్ మోరిసన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఈ సిరీస్ చుట్టూ పెరుగుతున్న ఊపును, ఆట పట్ల అభిమానులు ప్రదర్శించే బలమైన అభిరుచిని చూడటానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. రెండు పెద్ద క్రికెట్ దేశాల మధ్య మైదానంలో ప్రపంచ స్థాయి పోటీ, స్టాండ్స్‌లో ఉత్సాహభరితమైన వాతావరణం కోసం మేం ఎదురు చూస్తున్నాం" అని ఆయన అన్నారు. అయితే ఈ వన్డే సిరీస్ అంత డిమాండ్ ఉండేందుకు కారణం.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా కాలం తర్వాత తిరిగి మైదానంలోకి దిగడమే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కోహ్లీ, రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఈ జంట మళ్లీ మైదానంలో అడుగుపెట్టలేదు. తిరిగి ఆసీస్‌తో సిరీస్‌తో క్రీజ్‌లోకి దిగనున్నారు. అందుకే అభిమానులు వీరి ఆట చూసేందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు

## జ్వరేవ్, గాఫ్ ముందుకు



మన గళం, ప్రతిష్మాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వరేవ్ (జర్మనీ), 8వ సీడ్ అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా) రెండో రౌండ్‌లో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో అమెరికాకు చెందిన మూడో సీడ్ కొకొ గాఫ్, 8వ అమండా అనిసిమోవాలు మూడో రౌండ్‌లో ప్రవేశించారు. ఆస్ట్రేలియా క్రీడాకారిణి డారియా కసట్కినా, జాక్వెలిన్ క్రిస్టియన్ (రుమేనియా)లు కూడా రెండో రౌండ్‌లో జయకేతనం ఎగుర వేశారు. అగ్రశ్రేణి క్రీడాకారిణి కొకొ గాఫ్ రెండో రౌండ్‌లో క్రొయేషియాకు చెందిన డొనా వెకిక్‌ను ఓడించింది. ఆసక్తికరంగా సాగిన పోరులో గాఫ్ 76, 62తో వెకిక్‌ను ఓడించింది. తొలి సెట్‌లో పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. ఇటు గాఫ్ అటు వెకిక్ ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. దీంతో పోరు టైబ్రేకర్ వరకు వెళ్లక తప్పలేదు. అయితే ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన గాఫ్ సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో మాత్రం గాఫ్‌కు ప్రత్యర్థి నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. గాఫ్ ఈ సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. వెకిక్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ముందంజ వేసింది. అనిసిమోవా కూడా మూడో రౌండ్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియా క్రీడాకారిణి జయింట్‌తో జరిగిన రెండో రౌండ్‌లో అనిసిమోవా 76, 62తో విజయం సాధించింది. తొలి సెట్‌లో పోరు హోరాహోరీగా సాగింది. ఇద్దరు కూడా ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. దీంతో సెట్‌లో ఉత్కంఠత తప్పలేదు. టైబ్రేకర్ వరకు వెళ్లిన సెట్‌లో అనిసిమోవా పైచేయి సాధించింది. నిలకడైన ఆటను కనబరిచిన అనిసిమోవా సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో మాత్రం అనిసిమోవా చెలరేగి ఆడింది. ప్రత్యర్థికి కనీసం కోలుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. తన మార్క్ షాట్లతో చెలరేగిన అనిసిమోవా సునాయాసంగా సెట్‌ను గెలిచి మూడో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే కసట్కినా రెండో రౌండ్‌లో చెమటోడ్చి విజయాన్ని అందుకుంది. రష్యాకు చెందిన కమిల్లా రఖిమోవాతో జరిగిన పోరులో కసట్కినా 62, 46, 75తో జయకేతనం ఎగుర వేసింది. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన కసట్కినాకు తర్వాతి సెట్‌లో చుక్కెదురైంది. ఈ సెట్‌ను కమిల్లా దక్కించుకుంది. కానీ ఫలితాన్ని తేల్చే మూడో సెట్‌లో మళ్లీ కసట్కినా నిలకడగా ఆడింది. టైబ్రేకర్‌లో సెట్‌ను దక్కించుకుని ముందంజ వేసింది.

# టీ20 కెరీర్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టని టీమిండియా బౌలర్లు




మన గళం, : ఇప్పటివరకు వన్డే, టీ20 క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టని ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారని ఎవరైనా చెబితే నమ్మడం కష్టం. వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టని ముగ్గురు దిగ్గజ భారత క్రికెటర్లు ఉన్నారు. భారత క్రికెట్ సర్క్యూట్‌లో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. ఇప్పటివరకు వన్డే, టీ20 క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టని ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారని ఎవరైనా చెబితే నమ్మడం కష్టం. 1. కుల్దీప్ యాదవ్: టీమిండియా చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ భారత జట్టు తరపున టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ మూడు ఫార్మాట్లలో ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్‌తో తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన కుల్దీప్ యాదవ్ ఇంకా వన్డే, టీ20లలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. కుల్దీప్ యాదవ్ వన్డేలలో 113 మ్యాచ్‌లు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40 మ్యాచ్‌లు ఆడాడు. కుల్దీప్ యాదవ్ వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంకా ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. 2. యుజ్వేంద్ర చాహల్: యుజ్వేంద్ర చాహల్ 2016లో భారత జట్టు తరపున వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి చాహల్ బ్యాటింగ్ కోసం తనకు లభించిన అన్ని బంతుల్లోనూ సిక్స్ కొట్టలేకపోయాడు. అతను ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 13 బంతులు ఆడాడు. వన్డేల్లో 141 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ, అతని బ్యాట్ నుంచి సిక్స్ వచ్చే వరకు వేచి ఉండటం ఇంకా కొనసాగుతోంది. మరో ప్రత్యేకత ఏమిటంటే చాహల్ లిస్ట్ ఏ, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మొత్తం 3 సిక్స్‌లు కొట్టాడు. అతని బ్యాట్ నుంచి సిక్స్ వచ్చినప్పుడు తోటి ఆటగాళ్ళు డ్రెస్సింగ్ రూమ్‌లో నృత్యం చేస్తారు. అతను వాణ×లు, టీ20లలో కలిపి మొత్తం 152 మ్యాచ్‌లు ఆడాడు. అతనికి ఇంకా టెస్ట్‌లలో అవకాశం రాలేదు. యుజ్వేంద్ర చాహల్ ఆగస్టు 2023లో భారత జట్టు తరపున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం టీమ్ ఇండియాకు దూరంగా ఉన్నాడు. 3. ఇషాంత్ శర్మ: ఇషాంత్ శర్మ ఇప్పటివరకు భారత జట్టు తరపున టీ20 అంతర్జాతీయ, వన్డే క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. ఇషాంత్ శర్మ ప్రస్తుతం భారతదేశం తరపున ఏ ఫార్మాట్‌లోనూ క్రికెట్ ఆడటం లేదు. 2007లో భారత జట్టు తరపున టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన ఇషాంత్ శర్మ, పొడవైన ఫార్మాట్‌లో ఒకసారి కూడా సిక్స్ కొట్టాడు. అతను ఇప్పటివరకు టెస్ట్ క్రికెట్‌లో 2568 బంతులు ఆడాడు. అతను టెస్ట్‌లలో కూడా తన పేరు మీద అర్ధ సెంచరీని కలిగి ఉన్నాడు. మూడు ఫార్మాట్‌లను కలిపి, అతను మొత్తం 199 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇషాంత్ శర్మ నవంబర్ 2021లో భారత జట్టు తరపున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం టీమిండియాకు దూరంగా ఉన్నాడు.

# ఆర్‌సిబి కొత్త అడుగు.. ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటన




మన గళం, 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ ఏడాది జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే అభిమానుల సంబరాలు ఎక్కువకాలం ఉండలేదు. బెంగళూరులో నిర్వహించిన ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో భారీగా జనం రావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఆర్‌సిబి మేనేజ్‌మెంట్ నిర్వహణ లోపాన్ని ఎత్తి చూపుతూ చాలా మంది విమర్శలు చేశారు. దీంతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్‌సిబి తరఫున 10 లక్షలు, ప్రభుత్వం తరఫున 10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. తాజాగా ఆర్‌సిబి అభిమానుల కోసం 'ఆర్‌సిబి కేర్స్' పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించింది. దీని ద్వారా తొక్కిసలాటలో మృతి చెందిన వారికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ మేరకు సోషల్‌మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. "జూన్ 4.. మా హృదయం ముక్కలైన రోజు. ఆర్‌సిబి కుటుంబంలోని 11 మందిని కోల్పోయాం. ఆర్‌సిబి గౌరవంలో వారంతా భాగం. మన జ్ఞాపకాల్లో వాళ్లు లేని లోటు ప్రతిధ్వనిస్తుంది. ఎంత డబ్బు ఇచ్చిన వాళ్లు లేని లోటు తీర్చలేము. కానీ, తొలి అడుగుగా.. అపారమైన గౌరవంతో ఆర్‌సిబి వాళ్ల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటిస్తోంది. ఇక కేవలం ఆర్థిక సహాయం కాదు.. వాళ్ల కుటుంబాలకు మేం అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం. భవిష్యత్తులోని వారి గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటాం. అభిమానుల ఆకాంక్ష మేరకు ప్రతి అడుగు వేస్తాం" అని ఆర్‌సిబి సోషల్‌మీడియాలో పేర్కొంది.

## చరిత్ర సృష్టించిన బౌలర్.. నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు




మన గళం, దులీప్ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. ఈ టోర్నమెంట్‌లో నార్త్ జోన్‌కు ఆడుతున్న జమ్మూకశ్మీర్ ఫాస్ట్ బౌలర్ ఆకిబ్ నబి దార్.. నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు (హ్యాట్రిక్‌తో పాటు) తీసి చరిత్ర సృష్టించాడు. టోర్నీ చరిత్రలోనే ఓ బౌలర్ ఈ ఘనత సాధించడం ఇదే తొలిసారి. అంతేకాక.. దులీప్ ట్రోఫీలోనే హ్యాట్రిక్ సాధించిన మూడో బౌలర్‌గా ఆకిబ్ నబి దార్ నిలిచాడు. గతంలో 1978/79 సీజన్‌లో నార్త్ జోన్ తరఫున కపిల్ దేవ్.. 2000/01 సీజన్‌లో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న సాయిరాజ్ బహుతులే ఈ ట్రోర్నీలో హ్యాట్రిక్ సాధించాడు. వారిద్దరి తర్వాత ఆకిబ్ ఆ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రెండో రోజు ఆటలో ఈ ఫీట్‌ని సాధించాడు ఆకిబ్. ఇన్నింగ్స్‌లోని 53వ ఓవర్ చివరి మూడు బంతులకు ముగ్గురు బ్యాట్స్‌మెన్లను పెవిలియన్ చేర్చాడు. విరాట్ సింగ్ (బౌల్డ్), మనిశి (ఎల్‌బడబ్ల్యూ), ముక్తర్ హుసేన్ (బౌల్డ్) రూపంలో ఆకిబ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత 55వ ఓవర్ తొలి బంతికే సూరజ్ జైస్వాల్ (కీపర్ క్యాచ్) వికెట్‌ను తీశాడు. దీంతో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే ఆకిబ్ అంతటితో ఆగలేదు. 57వ ఓవర్ తొలి బంతికి మహ్మద్ షమీ వికెట్ కూడా తీసి ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేశాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310